ఎన్‌ఐఆర్‌ఎఫ్ కేటగిరీలో ఎంఎల్‌ఆర్‌ఐటీకి స్థానం

దుండిగల్: దుండిగల్‌కు చెందిన మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల మరో మైలురాయి సాధించింది. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) 2025లో ఇంజినీరింగ్ కేటగిరీలో 201–300 బ్యాండ్‌లో స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదోసారి తమ కళాశాల ర్యాంక్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యా నైపుణ్యం, పరిశోధన, విద్యార్థుల ఆవిష్కరణలకు గుర్తింపుగా గుర్తింపు లభించిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రావు, వైస్ చైర్మన్ మర్రి దీరేన్ రెడ్డి, డైరెక్టర్ అనుశ్రేయ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఘనంగా 'మిలాద్ ఉన్ నబీ'

సుభాష్‌నగర్: హమీద్‌బస్తీలో మిలాద్ ఉన్ నబీ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జీద్ ఎ మేరాజ్‌లో మజీద్ ఎ మేరాజ్ యువ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సూరారం సీఐ సుధీర్ కృష్ణ, ఎస్‌ఐ లీమలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మొహమ్మద్ సమీర్, అబ్దుల్ గఫార్, షకీల్ వకీల్, ఖదీర్, అనస్ పాల్గొన్నారు.

టైలరింగ్ సెంటర్‌లో టీచర్స్ డే

చింతల్: గణేశ్‌నగర్‌లోని లక్ష్మి టైలరింగ్ సెంటర్‌లో శనివారం టీచర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలు సెంటర్ నిర్వాహకురాలు సాయిలక్ష్మిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం సాయలక్ష్మి మాట్లాడుతూ.. ఇప్పటివరకు 1500 మందికి ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు కుట్టు మిషన్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో జ్యోతి, మాధవి, నవ్య, సౌమ్య, ఉషశ్రీ, గాయత్రి పాల్గొన్నారు.


సాయిలక్ష్మిని సత్కరించిన మహిళలు


పద్మానగర్‌లో పూజలు చేస్తున్న ఎంపీ ఈటల


జీడిమెట్ల డివిజన్ వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో..


కొంపల్లిలోని శ్రీగజానన మోమ్స్‌లో..


మండపం వద్ద నృత్యం చేస్తున్న చిన్నారి

ప్రత్యేక పూజలు.. లడ్డూల వేలం

గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆయా మండపాల వద్ద శుక్రవారం లడ్డూలకు వేలం నిర్వహించగా భక్తులు పోటీ పడి సొంతం చేసుకున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో జరిగిన పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరోవైపు అన్నదానాలు జరగగా, ఇంకోవైపు గణేశ్‌లను డప్పు చప్పుళ్ల మధ్య నిమజ్జనానికి తరలించారు.

– కుత్బుల్లాపూర్


జగద్గిరిగుట్టలో లడ్డూతో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వేణుగౌడ్


అయోధ్యనగర్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


మైసమ్మనగర్-బీ బ్లాక్‌లో నిమజ్జనంలో భక్తులు


ప్రశాంతిగోల్డెన్‌హిల్స్ ప్రణవ్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో..


నిజాంపేట్ జర్నలిస్ట్‌కాలనీలో లడ్డూతో వెంకట్రావు, రాజ్యలక్ష్మి దంపతులు


పద్మానగర్ ఫేజ్-1లో నిమజ్జనంలో అసోసియేషన్ సభ్యులు


చంద్రానగర్‌లో కుంకుమార్చనలో మహిళలు

బహుమతుల ప్రదానం

నిజాంపేట్: గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా భవ్య మీడియా గ్రూపు ఆధ్వర్యంలో జర్నలిస్ట్‌కాలనీలోని లక్ష్మీగణపతి ఆలయంలో శుక్రవారం చిన్నారులకు, మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్‌లో మొదటి బహుమతిని ఓర్సు రేఖ, ద్వితీయ బహుమతిని మౌనిక, మూడో బహుమతిని కోట లత గెలుచుకున్నారు. అలాగే చిన్న పిల్లల మ్యూజికల్ చైర్ పోటీల్లో మొదటి బహుమతి కార్తీక్, రెండో బహుమతి ఈశ్వర్, మూడో బహుమతి నవ్య కైవసం చేసుకున్నారు. విజేతలకు భవ్య గ్రూపు అధినేత కేవీవీ సత్యనారాయణ బహుమతులు ప్రదానం చేశారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా బెస్ట్ టీచర్‌గా సుధారాణి


సుధారాణి

కుత్బుల్లాపూర్: మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విజ్ఞాన సుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి శుక్రవారం వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూవివేకానందనగర్‌లో గల విజ్ఞాన సుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా సుధారాణి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2003లో పాఠశాలను స్థాపించారు. ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూనే జీవశాస్త్రం బోధిస్తున్నది. 23 ఏళ్లుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లాస్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అవార్డు తనపై మరింత బాధ్యతలను పెంచిందని తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కుత్బుల్లాపూర్: నియోజకవర్గవ్యాప్తంగా పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చింతల్, వెంకటేశ్వరనగర్‌లోని బీపీఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో టీవీఆర్ విద్యా సంస్థల చైర్మన్ కోటిరెడ్డి ఉపాధ్యాయులను సత్కరించి మెమొంటోలు అందజేశారు. అదే విధంగా సుభాష్‌నగర్‌లోని వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ మండవ. శ్రీనివాస్‌గౌడ్, కరస్పాండెంట్ సునీత ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేసి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


వెంకటేశ్వరనగర్ ఒలంపియాడ్ స్కూల్లో ఉపాధ్యాయులతో విద్యా సంస్థల చైర్మన్ కోటిరెడ్డి


సుభాష్‌గనర్ వివేకానంద విద్యా మందిర్‌లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, కరస్పాండెంట్ సునీత

జీఎస్టీ శ్లాబ్‌లు తగ్గించడంపై హర్షం

రంగారెడ్డినగర్: పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని ఆ పార్టీ ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ అన్నారు. వివిధ వస్తువులు, సేవలపై జీఎస్టీ శ్లాబ్‌లను తగ్గించడంతో హర్షం వ్యక్తం చేస్తూ రంగారెడ్డినగర్ శివాజీ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగా శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గరిగే శేఖర్‌ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.


ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు